# దేవుని ప్రేమించుట

**మూలవాక్యము:-**

**యోహా 21:15** వీరి కంటె ఎక్కువగా నన్ను ప్రేమించుచున్నావా?

లోకంలో ( ప్రే ) అంటే ప్రేమించటం (మ) అంటే మరచిపోవటం. కాని వాక్యము చెప్పిన ప్రేమ వేరు. ప్రేమ ప్రధానంగా 4 రకములు అవి ఏవనగా.

| | | |
|---|---|---|
| **Storge : Familiar Love** | - | కుటుంబ ప్రేమ |
| **Philios: Affectionate Love(friend)** | - | స్నేహితుల మధ్య ప్రేమ |
| **Eros : Romantic Love** | - | ప్రేమికుల మధ్య ప్రేమ |
| **Agape : GOD's Love(unconditional love)** | - | దేవుని ప్రేమ |

**యెహోవాను ఎందుకు ప్రేమించాలి?**

**1. ఆయనే మొదట మనలను ప్రేమించారు గనుక:-**

**1యోహా 4:19** ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము.

**2. మన ప్రాణమునకు దీర్ఘాయుష్షునకు మూలము ఆయనే గనుక:-**

**ద్వితీ 30:20:-** నీ పితరులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు ఆయన ప్రమాణము చేసిన దేశములో మీరు నివసించునట్లు యెహోవాయే నీ ప్రాణమునకును నీ దీర్ఘాయుష్షుకును మూలమైయున్నాడు. కాబట్టి నీవును నీ సంతానమును బ్రదుకుచు, నీ ప్రాణమునకు మూలమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి.

**3. మనము బ్రతికి విస్తరించాలి గనుక:-**

**ద్వితీ 30:16** నీవు బ్రదికి విస్తరించునట్లుగా నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన మార్గములందు నడుచుకొని ఆయన ఆజ్ఞలను కట్టడలను విధులను ఆచరించుమని నేడు నేను నీకాజ్ఞాపించుచున్నాను. అట్లు చేసిన యెడల నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశించు దేశములో నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించును.

**నశించకుండ:** కీర్తన2:12:- ఆయన కోపము త్వరగా రగులుకొనును కుమారుని ముద్దుపెట్టుకొనుడి: లేని యెడల ఆయన కోపించును. అప్పుడు మీరు త్రోవ తప్పి నశించెదరు. ఆయనను ఆశ్రయించు వారందరు ధన్యులు.

## ఎలా ప్రేమించాలి?

### 1. పూర్ణ హృదయముతో, పూర్ణాత్మతో, పూర్ణ వివేకముతో, పూర్ణ బలముతో ప్రేమించాలి:-

మార్కు 12:33 పూర్ణ హృదయముతోను, పూర్ణ వివేకముతోను, పూర్ణ బలముతోను, ఆయనను ప్రేమించుటయు ఒకడు తన్ను వలె తన పొరుగు వాని ప్రేమించుటయు సర్వాంగ హోమములన్నిటి కంటెను బలులకంటెను. అధికమని ఆయనతో చెప్పెను.

### 2. బహు జాగ్రత్తపడి ప్రేమించాలి:-

**యెహో 23:11** కాబట్టి మీరు బహు జాగ్రత్తపడి మీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను.

మానవ నైజం ఏంటంటే ఏ చిన్న పని చేసినా ప్రతిఫలం ఆశించడం. మరి దేవునిని ప్రేమిస్తే నాకేంటి? అని అనుకొనేవారు , అడిగే వారు మనలో చాలా మందే ఉంటారు. దేవునిని ప్రేమిస్తే కలిగే ప్రతిఫలాలు ఏమిటో వాక్యములో గమనిద్దాం.

యెహోవాను ప్రేమించువారికి కలిగే ప్రతిఫలాలు:-

### 1. కాపాడబడతాము:-

**కీర్త 145:20** యెహోవా తన్ను ప్రేమించు వారినందరిని కాపాడును. అయితే భక్తిహీనులనందరిని ఆయన నాశనము చేయును. నా నోరు యెహోవాను స్తోత్రము చేయును.

### 2. తప్పింపబడతాము:-

**కీర్త 91:14** అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను. అతడు నా నామము నెరిగిన వాడు గనుక నేనతని ఘనపరచెదను.

### 3. నెమ్మది కలుగుతుంది:-

**కీర్త 119:165** నీ ధర్మశాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు.

### 4. సమస్తము సమకూడి జరుగును:-

**రోమా 8:28** దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.

### 5. ఆస్తికర్తలుగా చేయబడతారు:-

**సామె 8:21** నన్ను ప్రేమించువారిని ఆస్తికర్తలుగా చేయుదును. వారి నిధులను నింపుదును.

### 6. పరలోక రాజ్య వారసత్వము పొందుతాము:-

**యాకో 2:5** నా ప్రియ సహోదరులారా, ఆలకించుడి; ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించు వారికి తాను వాగ్దానము చేసిన రాజ్యమునకు వారసులు గాను ఉండుటకు దేవుడేర్పరచుకొనలేదా?

**7. జీవ కిరీటము పొందుకుంటాము:-**

**యాకో 1:12** శోధన సహించునవాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచిన వాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును.

చాలా మంది నేను యేసయ్యను ప్రేమిస్తున్నాను, దేవా నీవంటే నాకు చాలా ప్రేమ. I love you jesusఅని చెబుతుంటారు. కానీ వాక్యము ఏమి బోధిస్తుంది. మాటలలో కాదు ప్రేమను చూపించాల్సింది. క్రియలలో ప్రేమను వ్యక్తము చేయాలని బోధిస్తుంది.

**1యోహా 3:18** చిన్న పిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతతము. మరి మనము దేవుని ప్రేమించేవారమైతే దానిని క్రియలలో ఎలా చూపించగలము. ఏమి చేస్తే మనము దేవున్ని ప్రేమిస్తున్నట్లో వాక్యములో చూద్దాం.

**ఏమి చేసి మనము దేవున్ని ప్రేమిస్తున్నమన్నది ఋజువు చేసుకోవాలి:-**

**1. ఆజ్ఞలను, ధర్మశాస్త్రమును ప్రేమించాలి:-**

**2యోహా 1:6** మనమాయన ఆజ్ఞల ప్రకారము నడుచుటయే ప్రేమ; మీరు మొదట నుండి వినిన ప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆ ఆజ్ఞ.

**2. ఆయన నామమును ప్రేమించాలి:-**

**1కొరింథీ 2:9:- ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడియున్నది.**

**కీర్త 119:132** నీ నామమును ప్రేమించు వారికి నీవు చేయదగునట్లు నాతట్టు తిరిగి నన్ను కరుణింపుము.

**3. దేవుని మందిరమును ప్రేమించాలి:-**

**కీర్త 26:8** యెహోవా నీ నివాసమందిరమును నీ తేజోమహిమ నిలుచు స్థలమును నేను ప్రేమించుచున్నాను.

**4. యెరూషలేమును ప్రేమించాలి:-**

**కీర్త 122:6**యెరూషలేము యొక్క క్షేమము కొరకు ప్రార్థన చేయుడి. యెరూషలేమా, నిన్ను ప్రేమించువారు వర్ధిల్లుదురు.

**ముగింపు:-**

**ప్రేమించే వారికే బాధ్యతలు అప్పజెప్పబడతాయి:-**

**1. ఎక్కువగా ప్రేమించిన యోహానుకు యేసు క్రీస్తు తన తల్లి బాధ్యతలు అప్పగించారు:-**

**యోహా 19:26,27** యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి అమ్మా యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యునిచూచి- యిదిగో నీ తల్లి అని చెప్పెను. ఆ గడియ నుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను.

**2.ఇస్కరియోతు యూదాకు డబ్బు సంచి బాధ్యత లేదా ట్రెజరర్ బాధ్యత అప్పగించారు. ఈ డబ్బు ఎందుకు.**

**అ) రొట్టెలు కొనటానికి:**

యెహాను 6:5: కాబట్టి యేసు కన్నులెత్తి బహు జనులు తన యొద్దకు వచ్చుట చూచి– వీరు భుజించుచుటకు ఎక్కడనుండి రొట్టెలు కొని తెప్పింతుమని ఫిలిప్పు నడిగెను గాని.

**ఆ) పస్కా పండుగ సమయములో బీదలకివ్వటానికి:**

యెహాను 13:29:– డబ్బు సంచి యూదాయొద్ద ఉండెను గనుక పండుగకు తమకు కావలసిన వాటిని కొనుమని యైనను, బీదలకేమైన ఇమ్మని యైనను యేసు వానితో చెప్పినట్టు కొందరనుకొనిరి.

**3. తనను అందరి కంటె ఎక్కువగా ప్రేమించిన పేతురుకు మూడు బాధ్యతలు అప్పగించారు:–**

**యోహా 21:15–18**

| ఆదాముకు | పేతురుకు |
|---|---|
| **ఏదేనులో చెట్ల బాధ్యత** | **సంఘంలో విశ్వాసుల బాధ్యత** |
| **ఏదేను తోటను సేద్యపరచుటకు– ఆది:2:15** | **మేపుము** |
| **ఏదేను తోటను కాచుటకును దానిలో ఉంచెను.** | **కాయుము** |
| – | మేపుము |

**దేవునిని ప్రేమించటం అనగా ఆయన ఇచ్చిన ఆజ్ఞలను పాటించడమే. ఆయన ఆజ్ఞలను పాటించడం అనగా ఆయన ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించడమే. అయితే ఆదాము, దేవుడు తనకిచ్చిన బాధ్యతను సరిగా నిర్వర్తించలేక పోయాడు కాని పేతురు మాత్రము యేసుక్రీస్తు వారు తనకిచ్చిన బాధ్యతను సరిగా నిర్వర్తించినాడు.ఆలాగుననే మనము కూడ దేవుడు మనకిచ్చిన బాధ్యతను పూర్తి చేసి దేవుని రాకడ కొరకు సిద్ధపడుదాం ....అనేక మందిని సిద్ధపరచుదాం.**

దేవునిని, దేవుని నామమును, ఆజ్ఞలను, ధర్మశాస్త్రాన్ని, యెరూషలేమును ప్రేమించేవారు కష్టపడి ఒళ్లు వంచి పని చేస్తారు. వాళ్లే యేసు క్రీస్తుకు తల్లి, తండ్రి, సహోదరులు, స్నేహితులు. **యోహా 15:14** పని చేయటమే ఆహారము. **యోహా 4:34**

వాక్యములో చెప్పినట్లు పైన చెప్పబడిన 7 అంశాలను క్రియలలో చూపించినప్పుడే మనము దేవునిని ప్రేమించిన వారమౌతాము. అలా దేవునిని ప్రేమించి ఆయనిచ్చే ప్రతిఫలాలు, ఆశీర్వాదాలు, ఇహమందు, పరమందు సమృద్ధిగా అనుభవించుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి సహాయము చేయును గాక.

**ఆమేన్... ఆమేన్... ఆమేన్..**